క్లుప్తంగా

పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ



నకరికల్లు: పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కరించాలని సత్తెనపల్లి రూరల్ సీఐ పి.కిరణ్ ఆదేశించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు తనిఖీ చేసి పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాలు అరికట్టేందుకు పటిష్ట నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. గంజాయి నిర్మూలన గురించి ప్రజలకు అవగాహనా సదస్సులు నిర్వహించి నేరస్తుల కదలికలపై నిఘా పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ చల్లా సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

88 త్యాళ్లూరులో ఉచిత కంటి వైద్య శిబిరం



88త్యాళ్లూరు(క్రోసూరు): దూళిపాళ్ల ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని 88 త్యాళ్లూరు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 125 మందికి కంటి పరీక్షలు చేసి 40 మందికి కంటి శుక్లాల ఆపరేషన్లకు సిఫార్సు చేసినట్లు ప్రోగ్రాం కన్వీనర్ బత్తుల మల్లేష్ తెలియజేశారు. కళ్లజోళ్లు అవసరమైన వారికి ఊటుకూరు ప్రాథమిక కంటి పరీక్ష కేంద్రానికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమానికి కలకోటి గంగయ్య, గ్రామస్తులు సహకరించారు. కార్యక్రమంలో టెక్నీషియన్లు కంటి పరీక్షలు నిర్వహించారు.

ఉపాధి హామీ ద్వారా పండ్ల తోటలకు ప్రోత్సాహం



ఉయ్యందన(క్రోసూరు) : మండలంలో పలు గ్రామాల్లో మంగళవారం ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకాలను ప్రోత్సహించేందుకు మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. మండలంలోని ఉయ్యందన గ్రామంలో మంకు శ్రీనివాసరావు పొలంలో నిమ్మ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పి.కోటయ్య, సర్పంచ్ మంకు వెంకటేశ్వర్లు, మాజీ యార్డు చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులు పండ్ల తోటల పెంపకంపై దృష్టి సారించి ఉపాధి హామీ ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలన్నారు. ఏపీవో వెంకటేశ్వరరావు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలి

ఎంపీపీ మేకల హనుమంతరావు



అమరావతి: ప్రజా ప్రతినిధులు, అధికారులు మండల పరిధిలోని గ్రామాలలో వర్షకాలాన్ని పురస్కరించుకుని ప్రజలకు పరిశుభ్రమైన తాగునీటి అందించటంపై దృష్టి సారించాలని ఎంపీపీ మేకల హనుమంతరావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి మేకల హనుమంతరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండల పరిధి గ్రామాలలో జరుగుతున్న, జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాల పరిశుభ్రతతో పాటు పరిశుభ్రమైన తాగునీరు అందించటానికి గ్రామ, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పంచాయతీల పరిధిలో సరఫరా చేసే తాగునీటిని ఎప్పటికప్పుడు పరీక్ష చేయాలన్నారు. జల్ జీవన్ మిషన్ పనులు 14 గ్రామాలకు గాను 9 గ్రామాలలో పూర్తికావచ్చాయని అన్నారు. ఎంపీడీవో పార్వతి, డిప్యూటీ తహసీల్దార్ రాజా, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



సత్తెనపల్లి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి



సత్తెనపల్లి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రక్తదాన శిబిరంలో డాక్టర్ గజ్జల



అచ్చంపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించి కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పేదల గుండె చప్పుడు వైఎస్సార్

- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్‌భార్గవ్‌రెడ్డి
- వాడవాడలా దివంగత మహానేత వైఎస్ జయంతి వేడుకలు

సత్తెనపల్లి: బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన అందించి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ జయంతి వేడుకలు మంగళవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల ముఖ్య అతిథిగా హాజరై పట్టణంలోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో కేక్ కట్ చేసి వైఎస్సార్ ప్రతిమకు పూలమాలలు వేసి నివాళులర్పించి రక్తదాన శిబిరం ప్రారంభించారు. పట్టణంలోని 13, 16, 19 వార్డులు, గ్రంథాలయం, తాలూకా సెంటర్, అచ్చంపేట రోడ్డులోని రైల్వేగేట్ వద్ద వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆదరణ, మొల్లమాంబ వృద్ధాశ్రమాలు, పరివర్తన ఆశ్రమ పాఠశాలలో కేక్ కట్ చేసి అన్న సంతర్పణ చేశారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెంటపాళ్ళ, కంటిపూడి, కొమెరపూడిలో వైఎస్సార్ విగ్రహాలకు డాక్టర్ గజ్జల పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. కంటిపూడిలో అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా డాక్టర్ వైఎస్సార్ తీసుకున్న నిర్ణయాలతో అన్ని వర్గాల ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమం అందిందన్నారు. వైఎస్సార్ స్ఫూర్తితో ఆయన ఆశయాలను కొనసాగించేందుకు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాడతామన్నారు. ఆయా కార్యక్రమాలలో వైఎస్సార్‌సీపీ నాయకులు పక్కాల సూరిబాబు, డాక్టర్ గజ్జల నాగభూషణ్‌రెడ్డి, రోళ్ళ మాధవి, చల్లంచర్ల సాంబశివరావు, షేక్ నాగుర్‌మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్, షేక్ మౌలాలి, రాయపాటి పురుషోత్తమరావు, భవనం రాఘవరెడ్డి, ఇందూరి నరసింహరెడ్డి, కళ్ళం విజయభాస్కరరెడ్డి, చిలుకా జయ్‌పాల్, అచ్యుత శివప్రసాద్, తుమ్మల వెంకటేశ్వరరావు, షేక్ జలీల్, పెద్దింటి చిట్టి, రాజారపు శివనాగేశ్వరరావు, ముక్తార్, సయ్యద్ షెహరా, గుజ్జర్లపూడి సతీష్, కొణతం స్వాతి, సయ్యద్ ఖాజా, బండి మల్లిఖార్జునరెడ్డి, షేక్ రఫీ, నాగేశ్వరరావు, వాకుమళ్ళ చెంచిరెడ్డి, వల్లెం నరసింహారావు, విప్పర్ల కొండలు, జూపల్లి పాల్, నందిగం ఆదాం, యాసారపు బాబు, కాటుమాల డేవిడ్, కాటుమాల ప్రభాకర్, సందెపోగు గాంధీ, చిలుకా రమణయ్య, ఇసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కొర్లకుంట వెంకటేశ్వర్లు, కొమెర శివశంకర్, ఏకుల ముత్తయ్య, పల్లె గాబ్రియేలు, జంగా చంద్రశేఖరరెడ్డి, సంకటి శ్యాంసన్, షేక్ ఎలవర్తిపాటి జైబూన్‌బీ ఇస్సా, కొరివి అనిల్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



సత్తెనపల్లి 13వ వార్డులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళ్ళులర్పిస్తున్న డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి



బెల్లంకొండలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



నకరికల్లులో వైఎస్ జయంతి వేడుకల్లో సత్తెనపల్లి ఇన్‌చార్జి డాక్టర్ గజ్జల, మండల కన్వీనర్ భవనం

గ్రామగ్రామాన మహానేత జయంతి వేడుకలు

అచ్చంపేట: జలయజ్ఞ ప్రదాత, ఆరోగ్యశ్రీ సృష్టికర్త దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి ఉత్సవాలు మండలంలో గ్రామగ్రామాన పండుగలా జరుపుకున్నారు. స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మహానేత కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి అభిమానులకు పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ పులిచింతల ప్రాజెక్టుకు అంకురార్పణ చేసిన మహోన్నత వ్యక్తి వైఎస్సార్ అని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ మాజీ డైరెక్టర్ నెల్లూరి చంద్రబాబు, సర్పంచ్‌లు కిక్కురు అర్లారెడ్డి, షేక్ జాని, కంబాల వీరబాబు, మాదా వెంకట్రావు, బోనం నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ గంగసాని నరసింహారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సుంకర శ్రీనివాసరెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ బీరువాల జాని, టౌన్‌పార్టీ కన్వీనర్ షేక్ సైదావలి, సోషల్ వర్కర్ కమల్‌సైదా, జిల్లా పార్టీ కార్యదర్శి సందెపోగు పున్నారావు, ఎస్సీ సెల్ కన్వీనర్ తిమోతి, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

+ మండలంలోని గ్రంథశిరిలో చౌదరి యూత్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ కార్యదర్శి రావెళ్ల శ్రీధర్ నాయకత్వంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే తాళ్లచెరువులో సర్పంచ్ కిక్కురు అర్లారెడ్డి ఆధ్వర్యంలో, రుద్రవరంలో అనుమాల సాంబిరెడ్డి ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారీ కేక్ కట్ చేశారు. స్వీట్స్, పులిహోర పంపిణీ చేశారు. గ్రామ పార్టీ కన్వీనర్ బాలస్వామి రెడ్డి, జయపాల్‌రెడ్డి, మర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బెల్లంకొండలో...

బెల్లంకొండ: మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని నాగిరెడ్డిపాలెం, బెల్లంకొండ, మాచాయపాలెం, నందిరాజుపాలెం, పాపాయపాలెం తదితర గ్రామాలలో వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు మహానేత విగ్రహాలకు క్షీరాభిషేకాలు చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రమైన బెల్లంకొండ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు అన్నపరెడ్డి నర్శిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ స్వర్ణ యుగం జగన్‌మోహన్ రెడ్డికి మాత్రమే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గాదె వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ బద్దూరి చంద్రారెడ్డి, జిల్లా కమిటీ నాయకులు మర్రి ప్రసాదరెడ్డి, చింతారెడ్డి సాయిరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ దరియా, పీయస్కే మౌలాలి, భద్రయ్య, గడిపర్తి చినబాబు, నాగుల్‌మీరా, సర్పంచ్‌లు కంభంపాటి పాప, బద్దూరి శేషిరెడ్డి, నరసింహానాయక్, రమణారెడ్డి, సైదయ్య, సాంబశివారెడ్డి, ఆది గోపాలరావు, ఎంపీటీసీలు మర్రి శ్రీనివాసరెడ్డి, రేగులగడ్డ శ్రీను, దండా సత్యనారాయణరెడ్డి, వేల్పుల కోటేశ్వరరావు, గాదె మిల్లు వెంకటరెడ్డి, మేకల వెంకటేశ్వర్లు, సిరిపురం మేస్త్రీ, బడాబచ్చా, రుద్రపాటి హుస్సేన్, పత్తి శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.



అమరావతిలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అమరావతిలో...

అమరావతి: దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి జయంతిని మంగళవారం మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత మండల కేంద్రమైన అమరావతి రెవెన్యూ కచేరి సెంటర్‌లో మహానేత వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గంటలమ్మ చెట్టు సెంటర్‌లో మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి గంటలమ్మ చెట్టు వద్ద పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అలా లక్ష్మీనారాయణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండవీటి కోటేశ్వరరావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నాయుడు సాంబశివరావు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఏకుల అన్నపాములు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ మెంబర్ షేక్ హుస్నీ, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మంగిశెట్టి కోటేశ్వరరావు, ఎండ్రాయి సర్పంచ్ నాయుడు రాంబాబు, వైకుంఠపురం ఉప సర్పంచ్ గుబ్బా కృష్ణయ్య, నాయకులు అళ్ళ శ్రీనివాసరెడ్డి, వీరరాఘవయ్య, చిల్కా సాంబయ్య, రామకృష్ణనాయక్, తోకల సూరిబాబు, దారా ప్రసాద్, రోశిబాబు శేషారావు, నల్లిబోయిన శ్రీనివాసరావు, తేళ్ల రోశయ్య, వింతా శివనాగిరెడ్డి, గాలి విఘ్నేశ్వరరెడ్డి, మాదినేని హరిబాబు, మందమంచి సతీష్, సింగమనేని నరసయ్య, బంకా బాబు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో దివంగత నేత వైఎస్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు.

నకరికల్లులో...

నకరికల్లు: ప్రజల గుండెల్లో నిలిచిన మహనీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ సత్తెనపల్లి ఇన్‌చార్జి గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి అన్నారు. మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని నకరికల్లు, దేచవరం, రూపెనగుంట్ల, చీమలమర్రి తదితర గ్రామాల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహానేత విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రారంభించి పేద, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దూదేకుల బాషా, కోనంకి ఆదినారాయణ, నాగేశ్వరరావు, మస్తాన్‌వలి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీ పాలూరి రాజశేఖర్‌రెడ్డి, శాగం చంద్రశేఖర్‌రెడ్డి, కంఠమనేని చందు, షేక్ సలీల్ తదితరులు ఉన్నారు.

క్రోసూరులో...

క్రోసూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మహానేత వైఎస్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. క్రోసూరు, పీసపాడు, దొడ్లేరు తదితర గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రోసూరులోని నాలుగురోడ్ల సెంటర్‌లోని వైఎస్సార్ క్యాంస విగ్రహానికి, బోర్డు స్కూల్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లేళ్ల చిరంజీవి కార్యక్రమానికి అధ్యక్షత వహించగా ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ షేక్ జమీలా గఫూర్, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వెలది అప్పారావు మహానేత వైఎస్సార్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు. మాజీ జెడ్పీటీసీ పెదబాబు వైఎస్సార్ సువర్ణపాలన గురించి తెలియజేశారు. ఎంపీపీ పి.కోటయ్య మాట్లాడుతూ రైతు సంక్షేమ ప్రదాత వైఎస్సార్ అని అన్నారు. ఆయన బాటలో ఆయన తనయుడు జగన్‌మోహన్ రెడ్డి పేదల ఆశాజ్యోతి అన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడిగా రెండవ సారి నియమితులైన వెలది అప్పారావును పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అనుమల కోటిరెడ్డి, పాశం శ్రీనివాసరెడ్డి, అనుముల శ్రీనివాసరెడ్డి, ఏసురెడ్డి, పట్టీల శ్రీను, మదన్‌రెడ్డి, సోము మస్తాన్‌రెడ్డి, సయ్యద్ అబ్దుల్ రహీం, చిన్నబాబు, ఎంపీటీసీ వేణుగోపాలరెడ్డి, చిల్కా రవి, దుగ్గి ఏడుకొండలు, ఏలూరి ఆదినారాయణ, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ముస్తఫా, వేజండ్లరవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దొడ్లేరులో మహానేత వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఆవుల చిన్ననరసింహారెడ్డి, సయ్యద్ అబ్దుల్ రహీం, సేక్ అల్లాబక్షు, సర్పంచ్ ముక్కు అంజలీగోపి, ఆవుల సుధాకరరెడ్డి, ఎంపీటీసీ కంభంపాటి నాగయ్య, గడిపర్తి సుబ్బారావు, కాశిరెడ్డి, మదన్ రెడ్డి, సాకి ఏడుకొండలు పాల్గొన్నారు.

రాజుపాలెంలో...

రాజుపాలెం: అన్ని వర్గాల మన్ననలు పొందిన అపర భగీరథుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో వైఎస్సార్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ గజ్జల కొండమోడు, నెమలిపురి, ఉప్పలపాడు, గణపవరం, రెడ్డిగూడెం గ్రామాలలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీతశ్రీనివాసరెడ్డి, నాయకులు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ మర్రి సుబ్బారెడ్డి, బండి కోటినాగిరెడ్డి, దేవరంపాడు సర్పంచ్ పత్తిపాటి కోటేశ్వరరావు, చెవుల స్వామి, జంగం నరసింహారావు, తేలుకుట్ల చంద్రమౌళి, మొర్రిబోయిన వెంకటప్పయ్య, పాలువాయి ఆదినారాయణ, ఎంపీటీసీలు నాగేశ్వరరావు, హుస్సేన్‌బీబీ, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బాషా, జానీ పాల్గొన్నారు. మండలంలోని రాజుపాలెం ఆర్ అండ్ ఆర్ సెంటర్, గ్రామాలలో వైఎస్సార్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజుపాలెం ఆర్‌ఆర్ సెంటర్‌లోని విగ్రహానికి మాజీ జీడీసీఎంసీ డైరెక్టర్ పాలవాయి ఆదినారాయణ, నాయకులు, అనుపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ సానికొమ్ము వెంకట సుబ్బమ్మశ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ బండి కోటినాగిరెడ్డి, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ వేల్పుల వెంకటేశ్వర్లు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



కొండమోడు జంక్షన్‌లో కేక్ కట్ చేస్తున్న డాక్టర్ గజ్జల, వైఎస్సార్‌సీపీ నాయకులు

మహానేతను మరువలేము

- ఘనంగా దివంగత నేత వైఎస్ జయంతి వేడుకలు
- పలుచోట్ల అన్నదానాలు

పెదకూరపాడు: మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అందించిన సంక్షేమ, అభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎప్పటికీ మరువరని ఎంపీపీ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బెల్లంకొండ మీరయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి, మాజీ క్రోసూరు మార్కెట్‌యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి అన్నారు. మండలంలోని వాడవాడలా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెదకూరపాడులోని బస్టాండ్ సెంటర్, ఎస్సీ కాలనీల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీరయ్య, సాంబిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అందించిన మహానేత వైఎస్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు. మండలంలోని 75త్యాళ్ళూరులో వైఎస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున పార్టీ నేతలు, అభిమానులు తరలివచ్చారు. మండలంలోని లగడపాడు గ్రామంలో ఎస్సీ, ముస్లిం కాలనీల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి అన్నదానం నిర్వహించారు. అన్ని గ్రామాల్లో వైఎస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత షేక్ ఆదం షఫీ, యాసిన్, మైనేని నరేంద్ర, కారు బాబు, హనిమిరెడ్డి, చిట్టిబాబు, రఫీ, నల్లపాటి యోహాన్, కంచర్ల గోవిందరావు, గుడిపూడి అశోక్, పమిడాల శివయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నేతలు పాల్గొన్నారు.



లగడపాడులో వైఎస్ జయంతి సందర్భంగా అన్నదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సామాన్యుల ఆకలి తీర్చిన మహనీయుడు వైఎస్సార్

సత్తెనపల్లి: ఆదర్శవంతమైన పాలన అందించి నిరుపేదలు, సామాన్యుల ఆకలి తీర్చిన మహనీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, సీనియర్ న్యాయవాది చిట్టా విజయభాస్కర్ రెడ్డి కొనియాడారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా మంగళవారం సత్తెనపల్లిలోని గ్రంథాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు కలిగిన విద్యార్థులకు ఈశ్వర సాయి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ నెల 15న ఆర్థిక సహాయం అందించనున్నట్లు ప్రకటించారు.



క్రోసూరులో మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు

ముప్పాళ్ళలో...



చాగంటివారిపాలెంలో కేక్ కట్ చేస్తున్న డాక్టర్ గజ్జల, పార్టీ నాయకులు

ముప్పాళ్ళ: మండలంలోని అన్ని గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద, చాగంటివారిపాలెం, లంకెలకూరపాడు గ్రామాల్లో జరిగిన జయంతి వేడుకల్లో నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ రెడ్డి పాల్గొని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షురాలు రోళ్ళ మాధవి, మాజీ వైస్ ఎంపీపీ ఎంజీఎం రామలింగారెడ్డి, మాజీ మండల కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, జిల్లా బూత్ కన్వీనర్ ఇందూరి నరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, మధిర వెంకటేశ్వరరెడ్డి, చక్కెర లక్ష్మీరెడ్డి, బ్రహ్మారెడ్డి, కుందురువారిపాలెం సర్పంచ్ వెంకటప్పారెడ్డి, హుస్సేన్, గంజి శ్రీనివాసరావు, చావా రమేష్, జక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కారుమూరి కృష్ణారెడ్డి, ఇంటూరి వీరయ్య పాల్గొన్నారు.

- సర్పంచ్ మోర్తల వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ మలిరెడ్డి అనూషప్రభాకరరెడ్డి, కిక్కురు రామిరెడ్డి, మారంరెడ్డి వీరారెడ్డి, దుగ్గెంపూడి వెంకటేశ్వరరెడ్డి, ఏరువ పున్నారెడ్డి, వెంకటరామిరెడ్డి, యర్రం సీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- మండలంలోని మాదల గ్రామంలో జరిగిన జయంతి వేడుకల్లో ఉప సర్పంచ్ సైదా, వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కానాల పుల్లారెడ్డి, గుంటూరు నాగులు, యూత్ అధ్యక్షుడు సుభాని, ఎంపీటీసీ గోగుల అంజిబాబు, దమ్మాలపాటి బుజ్జి, చిమటా శ్రీనివాసరావు, బొడ్డేటి జయరావు, గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. దమ్మాలపాడు గ్రామంలో జరిగిన జయంతి వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు కళ్ళం శివరామిరెడ్డి, అన్నపురెడ్డి శివారెడ్డి, యర్రం పున్నారెడ్డి, వేమారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, అడపా రామిరెడ్డి, బాబుల్‌రెడ్డి తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి పంచి పెట్టారు.

న్యాయవాది అయ్యప్పపై హత్యాయత్నం దారుణం

సత్తెనపల్లి: హైకోర్టు న్యాయవాది కోటిపల్లి అయ్యప్పపై జరిగిన హత్యాయత్నం దారుణమని పలువురు న్యాయవాదులు అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగూరి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని నాలుగు న్యాయస్థానాల్లో న్యాయవాదులు విధులను బహిష్కరించి న్యాయదేవత విగ్రహం వద్ద నినాదాలతో నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ హైకోర్టు న్యాయవాది కోటిపల్లి అయ్యప్పపై జరిగిన హత్యాయత్నం ముక్త కంఠంతో ఖండించారు. ఈ ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. కక్షిదారుల తరపున న్యాయ సేవలు అందిస్తున్న వారిపై దాడి చేయడం సరైనది కాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చిన్నం మణిబాబు, కార్యదర్శి బయ్యవరపు నరసింహారావు, సబ్ కోర్ట్ కార్యదర్శి ఖాజావలి, జూనియర్ ఎక్జిక్యూటివ్ తవ్వా హరనాథ్, న్యాయవాదులు చిట్టా విజయ భాస్కరరెడ్డి, చలువాది చిన సత్యనారాయణ, సయ్యద్ అబ్దుల్ రహీమ్, కొల్లా వెంకటేశ్వరరావు, రాజవరపు శివ నాగేశ్వరరావు, రాజవరపు నరసింహారావు, దివ్వెల శ్రీనివాసరావు, రాజశేఖరుని గోపాలకృష్ణమూర్తి, చావా బాబురావు, జొన్నలగడ్డ విజయ్‌కుమార్, బూతుకూరి రామిరెడ్డి, బొక్కా సంగీతరావు, లేళ్ల సాంబిరెడ్డి, బాదరబోయిన వెంకటేశ్వర్లు, గంటా వెంకట శివ పాల్గొన్నారు.



నేడు ఇండోర్ స్టేడియం ప్రారంభం

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని రైల్వేస్టేషన్‌రోడ్‌లో ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవానికి బుధవారం సాయంత్రం 4:00 గంటలకు రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రానున్నారు. స్థానిక శాసనసభ్యుడు కన్నా లక్ష్మీనారాయణతో కలిసి మంత్రి రాంప్రసాద్ రెడ్డి, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఇండోర్ స్టేడియంను ప్రారంభించనున్నట్లు ఆ పార్టీ నాయకులు మంగళవారం తెలిపారు.

వృద్ధుడు అదృశ్యంపై కేసు నమోదు

క్రోసూరు: మండలంలోని విప్పర్ల గ్రామానికి చెందిన వృద్ధుడు రాయపాటి పెదవెంకటేశ్వర్లు తప్పిపోయినట్లు కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.రవిబాబు మంగళవారం తెలిపారు. వివరాలు ఇలా.. ఈ నెల 2వ తేదీన కృష్ణాజిల్లాలోని వేదాద్రికి వెళ్లి తిరిగి వస్తూ మార్గంమధ్యలో సొంత ఊరు మరిచిపోయి దిగిపోయాడని, ఆ తరువాత అతని జాడ తెలియలేదు. వృద్ధునికి 80 సంవత్సరాలుంటాయని, మతిమరుపు వల్ల తప్పిపోయినట్లు ఫిర్యాదు చేశారన్నారు. మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.